నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 08, అక్టోబర్ 2023





## తొర్రూర్‌లో రేపు మంత్రి కేటీఆర్

# బహిరంగ సభ

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన
- పాలకుర్తిలో 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపన
- 9న 12వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ
- సభా స్థలిని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, కలెక్టర్ శశాంక
- తొర్రూర్, పెద్దవంగర, రాయపర్తి మండలాల పార్టీ ముఖ్య నేతలతో ఎర్రబెల్లి భేటీ



**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 07:**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఈ నెల 9వ తేదీన పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. తొర్రూర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన, పాలకుర్తిలో 17 కోట్ల 50 లక్షల మిగతా 2లో..



## నేటి బహిరంగ సభ

# వాయిదా

- మంత్రి చేతుల మీదుగా అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి తీరుతాం
- అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు
- 50, 60వేల మందిని సభకు తరలించేందుకు సిద్ధం

2వ పేజీలో..

## వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్న

# సీఎం కేసీఆర్

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 07:**

వైద్య రంగాన్ని సీఎం కేసీఆర్ బలోపేతం చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్, ప్రైవేటు డాక్టర్స్ అసోసియే షన్ ఫోరంల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం లోని ఎల్ వై ఆర్ గార్డెన్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో గుండె, నరాలు, ఎముకలు, క్యాన్సర్, బిపి, షుగర్, మహిళలకు సంబంధించిన వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన వైద్య నిపుణులు హాజరై మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్



# తొర్రూర్‌లో రేపు మంత్రి కేటీఆర్ బహిరంగ సభ

(మొదటిపేజీ తరువాయి..)

వ్యయంతో నిర్మించనున్న 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపనలు కేటీఆర్ చేతుల మీదుగా జరగనున్నాయి. ఇదే సందర్భంగా తొర్రూర్ లో 20వేల మందితో భారీగా బహిరంగ సభ నిర్వహించనున్నారు.అంతకు ముందు 12వేల మందితో తొర్రూర్ లో భారీగా బైకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం మంత్రి, తొర్రూరులో గల ఖమ్మం హైవే రోడ్డు పక్కన, పాలకేంద్రం సమీప స్థలాన్ని కలెక్టర్ శశాంక్ తో పరిశీలించారు. అలాగే తొర్రూర్, పెద్ద వంగర, రాయపర్తి మండలాల్లో ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో మంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, 9వ తేదీన మంత్రి కేటీఆర్ రావడానికి



అంగీకరించారు. వారి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ఆయా కార్యక్రమాల తర్వాత బైకు ర్యాలీ, బహిరంగ సభలు ఉంటాయి.నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ, కేవలం 20వేల మందితోనే సభ నిర్వహించాలని నిర్ణయించాం. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఘనంగా జరుగుతున్నాయి.పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అయితే, పాలకుర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛలైన ముఖ్య కార్యక్రమాలకు కెటిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు జరుగుతున్నాయి. ఇది ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఆయా సమీక్ష సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

# వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్న సీఎం కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి..)

స్థానికులకు పరీక్షలు నిర్వహించారు.ఈ మెగా హెల్త్ క్యాంపును సందర్శించిన మంత్రి దయాకర్‌రావు నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావుతో కలిసి మంత్రి మాట్లాడారు. వైద్య విద్య పేదలకు అందేలా మెడికల్, నర్సింగ్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇప్పటివరకు ఆయా జిల్లాల్లో 21 వైద్య కళాశాలలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. కేసీఆర్ కిట్, అమ్మ ఒడితో సేవలు అందిస్తూ పల్లె, బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఉచిత రోగ నిర్ధారణ పరీక్షల కోసం తెలంగాణ డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కంటివెలుగుతో కండ్ల సమస్యలు దూరం చేశామని,గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ప్రాథమికంగా వైద్యం



అందించే పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లను ప్రభుత్వం బలోపేతం చేసిందన్నారు. ఇందులో భాగంగా 43 కొత్త పీహెచ్‌సీ భవనాలను నిర్మిస్తున్నదని, ఇందుకు రూ.67 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. నూతనంగా ఏర్పడిన 40 మండల కేంద్రాల్లో పీహెచ్‌సీలు మంజూరు చేస్తూ ఇటీవలే క్యాబినెట్ తీర్మానించిందని, దీంతోపాటు రూ.43 కోట్లతో 372 పీహెచ్‌సీల మరమ్మతులు చేపడుతున్నామన్నారు.

తొర్రూర్‌లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నామని, పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పిఎ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఆర్డిఓ నర్సింగరావు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మురళీధర్, బోప్పా రాష్ట్ర అధ్యక్షులు డి. రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ యాదగిరిరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ జ్వలిత, బ్రాహ్మణ ప్రతినిధులు రమేష్, శర్మ, లక్ష్మణాచార్యులు, శ్యామ్ పాల్గొన్నారు.



---

# నేటి బహిరంగ సభ వాయిదా

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 7:

నేడు అచ్చంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే ప్రగతి నివేదిక బహిరంగ సభ అనువార్య కారణాలవల్ల సభ వాయిదా పడిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నాడు. గురు వారం శనివారం అచ్చంపేట పట్టణంలోని ఫారె స్ట్ కార్యాలయం ఎదురుగా భారీ బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు చాకచక్యంగా కొనసాగు తున్నాయి. బహిరంగ సభ స్థాయి దగ్గర ఎమ్మె ల్యే గువ్వల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ప్రగతి పథంలో నడిపిస్తూ దిశ నిర్దేశం చూ యిస్తున్న బాటలో మంచి విజన్ ఉన్న నాయ కుడు మంత్రి కేటీఆర్ సమక్షంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. మంత్రి కేటీఆర్ ఆదివారం అచ్చంపేట ప్రాంతానికి వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థా పనలు, ప్రారంభోత్సవాలు చేనుండగా అనువా ర్య కారణాలవల్ల మంత్రి కేటీఆర్ అనారోగ్యం వల్ల సభ వాయిదా పడిందని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, యువకులు ఆలోచించవలసిందిగా కోరడం జరిగింది. ఒకటి, రెండు రోజుల్లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం ఖాయం అన్నారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకోవ డం



జరుగుతుందన్నారు. ఈ ఒకటి, రెండు రోజుల్లో జరగబోయే ప్రగతి నివేదిక సభకు 50 నుండి 60 వేల జనాభాను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. బహిరంగ సభకు రావడానికి నియోజకవర్గ ప్రజలు కుతూహలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అచ్చంపేట ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న మంత్రి కేటీఆర్ సభ వాయిదం పాదం పై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సబబు కాదని ఈ సందర్భంగా తెలిపారు. అభివృద్ధి అడ్డుకోవ డం ఆపివేసి పదిమందికి ఉపయోగపడే పని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు రైతుల, ప్రజలకు మీరు ఏం చేస్తారని విమర్శించారు. ఏది ఏమైె నా అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు శంకు స్థాపనతో నియోజకవర్గ ప్రజల, రైతుల కష్టాలు పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఎడ్ల నర సింహ గౌడ్, జిల్లా మార్కెట్ కమిటీ నాయకులు పోకల మనోహర్, మాజీ చైర్మన్ తులసి రామ్ నాయక్, పదర జెడ్పిటిసి రాంబాబు నాయక్, అమీనుద్దీన్, లోక్య నాయక్, మాజీ ఎంపీపీ పర్వతాలు, అచ్చంపేట కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి రూ.6కోట్లతో అభివృద్ధి

## గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్









కురవి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 07:

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి 6 కోట్లు ఖర్చు చేసినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు రాథోడ్ పేర్కొన్నారు.కురవి మండలంలోని పెద్ద తండా గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మా లోతు కవిత జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు జిల్లా కలెక్టర్ శశాంక లతో కలిసి రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ గిరిజన సంక్షేమ శాఖ నిధులు సుమారు 400 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు. అనంతరం పెద్ద తండాలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ సభలో పాల్గొని చీరలను పంపిణీ చేశారు అలాగే యువతకు క్రికెట్ కిట్లను అందజే శారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో తన శాఖ నుండి అభివృద్ధి కార్యక్రమాలకు 6000 కోట్లను ఖర్చు చేశానని అందులో 450 కోట్లు మహబూబాబాద్ జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. అందులో కూడా 150 కోట్లు కేవలం నా ప్రాంతానికే కేటాయించినట్లు మంత్రి తెలిపారు.ముందుగా డోర్నకల్ నియోజకవర్గంలో 108 రహదారులకు 155 .39 కోట్లతో శంకుస్థాపన కార్యక్రమా న్ని చేపట్టారు. అలాగే 135 లక్షలతో పెద్ద తండా నుండి చెక్ డాం వరకు గల పనులకు ,మన్య తండా హై లెవెల్ బ్రిడ్జి పనులకు 8 కోట్లు, పెద్ద తండా నుండి మొగిలిచర్ల వరకు కిలోమీటర్ పరిధిలో ఆరు కోట్లతో సైడ్ డ్రైన్స్ , సెంట్రల్ లైటింగ్ లకు, 35 లక్షలతో కమ్యూనిటీ హాలు, 36 లక్షలతో మూడు అంగన్వాడి కేంద్రాలు, మరో 10 లక్షలతో కాంపౌండ్ వాల్సు మరుగుదొడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పొలాల మధ్య ఉన్న వాగులపై నిర్మించనున్న అత్యంత ప్రాధాన్యత ఉన్న రోడ్డు, బ్రిడ్జిలకు 17 కోట్లు కేటాయించినట్లు తెలియజేశారు. తాను జడ్పిటిసిగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో యతి రాజారావు మంత్రి గారి సహకారం తో 35 లక్షలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించినట్లు తెలియజేశారు అదేవి ధంగా మాజీ ఉపముఖ్య మంత్రి వర్యులు కడియం శ్రీహరి సహకారంతో చెక్ డ్యాం



ఏర్పాటు చేసుకున్నామన్నారు. గార్ల మండలం రాంపురం వాగు పై 15 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నామని నిధులు సరిపోకపోతే అద నంగా కేటాయిస్తామన్నారు. నేతన్నల జీవితాలను ఆర్థికం గా బలోపేతం చేయాలని గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్య మంత్రి 500 కోట్లతో ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలు పుట్టింటి సారెగా మహిళలకు అందిస్తున్నట్లు తెలియజేశా రు. గతంలో అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార లోపాన్ని భర్తీచేసేందుకు పిండి మాత్రమే పంపిణీ జరిగేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో భోజనం తో పాటు పాలు గుడ్లు అందించ గలుగుతున్నామని మంత్రి వివరించారు.అనంతరం మంత్రి కన్నీళ్ళ పర్యంతరమై... భావోద్వేకానికి లోనయ్యారు. తన తండ్రి ఎన్నో కష్టాలు అనుభవిస్తూ వ్యవసాయం చేసేవారని ఆ బాధలు ప్రత్యక్షంగా చూసానని అందుకే బ్రిడ్జిల నిర్మాణం చేపట్టానన్నారు. తన తల్లి తండ్రి కాలం చేశారని జీవించి ఉంటే ఎంతో సంతోషించే వారని, బ్రిడ్జి నిర్మాణాలతో వారి కోరిక తీరనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరెడ్డి సర్పంచ్ గుగులోతు వనజ శ్రీరామ్ నాయక్, మోహన్ నాయక్, జోగు రామ్ నాయక్, ఆర్ అండ్ బి ఈ ఈ తానేశ్వర్ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత ఎంపీడీవో సరస్వతి, తాసిల్దార్ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## మరగుజ్జులను కించపరిచేలా మాట్లాడిన కేటీఆర్..

# బహిరంగ క్షమాపణ చెప్పాలి

కురవి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 07:

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మోదుగుల గూడెం ముఖ్య కార్యకర్త సమావేశంలో రడం సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మరుగుజ్జు వికలాం గులను కించపరిచే విధంగా మాట్లాడిన కేటీఆర్ బహిరం గ క్షమాపణ చెప్పాలి. 2016 ఆర్పిడబ్ల్యుడి కమిషనర్ సుమోటోగా కేసు నమోదు చేయాలి.అహంకారపూరితంగా మాట్లాడుతున్న కేటీఆర్ పర్యటనలు జిల్లాలో వికలాంగు లంతా అడ్డుకోవాలి. రాజకీయ పార్టీల నాయకులను విమ ర్శించే సందర్భంగా మరుగుజ్జు వికలాంగులను సంబో ధిస్తూ అహంకారపురుతంగా మాట్లాడిన మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా డిమాండ్ చేశారు. నిన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగిన



బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీల నాయకులను విమర్శి స్తూ సమఉజ్జీలతో నే మా పోటీ మరుగుజ్జులతో కాదు అంటూ మరుగుజ్జు వికలాంగుల మనోభావాలు దెబ్బ తినే విధంగా కేటీఆర్ మాట్లాడటానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. గతంలో కూడా ఒక టీవీ ఛానల్ చర్చలో మరుగుజ్జులం టూ మాట్లాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అసెంబ్లీలో మాట్లాడుతూ... మరుగుజ్జులు అంటూ మాట్లా డినారు. ఉన్నత స్థానంలో ఉంటూ చట్టాలను గౌరవించా ల్సిన వారే వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడ టం ఎంతవరకు సమంజసం. వికలాంగులకు అవకాశాలు కల్పిస్తే సకలాంగులతో పోటీపడి అన్ని రంగాల్లో రాణిస్తారని మంత్రి కేటీఆర్ గుర్తించుకోవాలి. వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ల 92 ఎ ప్రకారం వైకల్యం గల ఏ వ్యక్తినైనా కించపరిచే ఉద్దేశంతో ఏ స్థలంలోనైనా బహిరంగ గా నైనా ఉద్దేశపూర్వకంగా అవమానించిన భయపెట్టిన చట్టరీత్యా నేరం. వారికి కనీసం ఆరు నెలల నుండి ఐదేళ్ల వరకు జైలు శిక్ష జరిమానాతో పాటు విధించబడుతుంది. 2016 ఆర్పిడబ్ల్యుడి రాష్ట్ర కమిషనర్ కేటీఆర్ మాట్లాడిన మాటలను సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేయాలని ఎన్పిఆర్డి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో రెండు గౌరమ్మ, హెల్ది మహేష్, గాడి పల్లి చంద్రయ్య, కుంజే వెంకట రాములు, పేరం గణేష్, రడం పద్మ, కాకి బుచ్చమ్మ. తదితరులు పాల్గొన్నారు.

---

## ఏకగ్రీవంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉమేశ్

నేటి ఫోకస్ న్యూస్, అక్టోబర్07 పెద్దవంగర ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నూతన కమిటీ వేశారు. ఈ నూతన కమిటీలో ఏకగ్రీవంగా ఎరసాని ఉమేష్ యూత్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు, ఎన్నిక అనంతరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో కమిటీలు వేస్తున్నామని ఆయన తెలియజేశాడు. రానున్న రోజులలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన విభాగం ఎప్పుడు ముందు ఉంటదని పాలకుర్తి నియోజకవర్గం పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో మేమంతా పనిచేస్తామని పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని హరికృష్ణ పేర్కొన్నారు. త్వరలో పెద్ద వంగర మండలంలో కాంగ్రెస్ పార్టీ సంకల్పయాత్ర ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో మొదలవుతుందని హరికృష్ణ ఈ సందర్భంగా మాట్లాడాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్ననూర్ ఆర్ఐటిఐలో ఉద్యోగ మేళా

## ఇంటర్వ్యూకు హాజరైన 68 నిరుద్యోగ యువతి, యువకులు






ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 7:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని ఆర్ ఐ టి ఐ కళాశాలలో శనివారం నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళా కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి నిరుద్యోగ యువతీ, యువకులు 68 మంది హాజరయ్యారని ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ జయమ్మ అన్నారు. 20 మంది తదుపరి ఇంటర్వ్యూకు సెలక్షన్ కావడం జరిగింది. ఇందులో ఐదు మంది కి ఎంపిక చేసి సంబంధిత నియామక పత్రాలు అందజేశారు. నిరుద్యోగ యువతి యువకులకు క్యూస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నియమించడం జరిగిందని జయమ్మ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కంపెనీ హెచ్ ఆర్ లు, జూనియర్ ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్ సింగ్, ఐటిఐ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

## ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి



తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 07:

రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి తెలిపారు.బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన 20 మంది నాయకులు బిజెపిలో చేరారు.మాటేడులో పార్టీలో చేరిన వారికి పార్టీ రాష్ట్ర నాయకులు రామ్మోహన్ రెడ్డి, పెదగాని సోమయ్యలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో దీకొండ కార్తీక్, దీకొండ నరేష్, లింగాల మురళి, వల్లపు అనిల్ , దీకొండ కళ్యాణ్, నాగరబోయిన సతీష్, వల్లపు సతీష్, కనుకుంట్ల అనిల్, ముఖేష్, లింగాల గణేష్, చర్లపల్లి శివ, దిలీప్ కుమార్, పల్లె సంజయ్, దీపక్ తరుణ్ లు ఉన్నారు.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..బిజెపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనపై యువత, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.పాలకుర్తి నియోజకవర్గం లో పార్టీని పటిష్టపరిచి బిజెపి జెండాను ఎగరవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొల్లం సాయి, పులుగుజ్జ సాయి, కడెం యాకయ్య, విష్ణువర్ధన్ చారి, అశోక్ చారి పాల్గొన్నారు.



# పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

## వైహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు



తొర్రూర్,నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 07:

అనాదిగా అణచివేతకు గురవుతున్న ఎరుకల సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి పోరాటాలే వైహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. పట్టణ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవరాయ సాయిలు మాట్లాడుతూ.. .తరాలుగా దోపిడీ, అణిచివేతకు ఎరుకల కులస్తులు గురవుతున్నారని, స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లయినా ఎరుకల బతుకులు నేటికీ మారలేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎరుకలలో నిరక్షరాస్యత రేటు ఎక్కువగా ఉందన్నారు. వారిని విద్య వైపు ప్రోత్సహించడంలో ప్రభుత్వాల కృషి నామ మాత్రమేనన్నారు. ఎరుకలు ప్రభుత్వ సహకారం లేక పోవడంతో, కులవృత్తులు, పందులను పెంచుకుంటూ, కూలీ పనులు, తదితర పనులు చేసుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. గిరజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారే తప్ప వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఎస్సి,ఎస్టీ కేసులను రాజకీయ నాయకులు ఆస్త్రంగా వాడుకుంటున్నారని ఆరోపించారు.ఎరుకల సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామన్నారు. పందుల పెంపకంతో జీవన ఉపాధి పొందే ఎరుకల ప్రభుత్వాల చర్యలతో వృత్తిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 7 లక్షల మంది ఆదివాసి, ఎరుకల సామాజిక వర్గ జనాభా ఉందని, జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించడం లేదని తెలిపారు.ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న ఎరుకల మహిళలకు ప్రత్యేక పథకాలు అమలుచేసి ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నాంచారమ్మ గుడి నిర్మించాలని, తొర్రూర్,పాలకుర్తిలో ఏకలవ్య కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, భూమిలేని ఎరుకలకు గిరిజన బందు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ నడిగడ్డ శ్రీనివాస్, కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతాటి నరసింహ, నాయకులు దేవసాని సురేష్, ఉందాటి సతీష్, అంగిడి సోమ నరసయ్య, నడిగడ్డ సంపత్, సదానందం, నడిగడ్డ వీరసోములు, దేవర అశోక్, దేవరాయ వెంకన్న, రాయపురం ఉప్పలయ్య, బెల్లంకొండ యాదగిరి, రాయపురం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

- జిల్లా ఆఫీసర్ సెక్టోరియల్ చంద్రశేఖర్ ఆజాద్
- సమస్యలు వివరించిన ఎస్ఎఫ్ఐ వీరబాబు



మరిపెడ, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 07:

మండల కేంద్రంలో ఉన్నటువంటి సీతారాంపురం హై స్కూల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల యొక్క సమస్యలను విద్యార్థులు రాస్తున్నటువంటి పరీక్ష విధివిధానాలను హై స్కూల్ హెడ్మాస్టర్ రామచంద్రు ఉపాధ్యాయుడు రామ్మోహన్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రమణ మేడం హెడ్మాస్టర్ లతో మాట్లాడుతూ వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఆఫీసర్ సీఎంఓ సెక్టోరియల్ చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలన చేసి స్కూల్ కు కావలసిన అవసరాలను రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ పంపిస్తానని చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు అనుగుణంగా ఆటస్థలం ఏర్పాటు చేయాలని విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు నిర్వహించాలని విద్యార్థులకు వాష్ రూమ్స్ విద్యార్థులకు సరిపడా డైనింగ్ హాల్ మినరల్ వాటర్ తరగతి గదులు మండలంలో ఉన్నటువంటి రాంపురం హైస్కూల్ విద్యార్థులు రేకుల షెడ్ లో తరగతులు నిర్వహిస్తున్నారు. బిల్డింగ్ శాంక్షన్ చేయాలని ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.